Regd No. N. 45 / M. 3513

ఏకప్రతి ౦-౧-౦

102996

మాగ్రంథాలు
ఉచ్చల నవలదను
వెల ౧౨ అణాలు.
గయోపాఖ్యానము
వెల ౭ అణాలు
గోలకొండ పత్రికాలయం.

గోలకొండపత్రిక

హిందువుల
పండుగలు
కొలదిప్రతులే
మిగిలినవి.
మరల అచ్చుకాదు.
వెల రూ. ౧ మాత్రమే.
గోలకొండ పత్రికాలయము

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను వైశాఖ బ॥ ౫ (౧౭-౫ ౧౩౫౨ఫ) సోమవారము ● సంచిక ౫

ధనికప్రాబల్యమునణచు ఉద్యమాల కిదిసమయంకాదు

ఈయుద్ధములో అన్నివర్గాల ఐకమత్యము ముఖ్యము

దశమాంధ్ర మహాసభ అధ్యక్షోపన్యాసము

శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారు అధ్యక్షులు

హైదరాబాదు(దక్కన్), [illegible] నగరమందు [illegible] నిజాంరాష్ట్ర దశమాంధ్రమహాసభకు అధ్యక్షతవహించి శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారుచదివిన అధ్యక్షోపన్యాసమందు ముఖ్యమొకట విషయ [illegible] తీవ్రమైన పోటీలో [illegible]

"నేను సాధారణముగా [illegible]

[illegible]

నుండి సకలాంధ్రుల [illegible] రాజకీయవిధానము [illegible] ఈ విష యములో [illegible] సత్కీర్తి [illegible]."

'ఆంధ్రమహాసభ [illegible] ఉద్దేశ్యములు అనే [illegible]

[illegible]

భాషకు ప్రాముఖ్యతయుండును కాని అంతకుమిం చిన దానిలో భాషకుప్రత్యేక ప్రాముఖ్యత యుండ దని గ్రహించవలెను.

ఆంధ్రప్రాంతమునందు నివసించు అందరిప్రజ ల ప్రాతినిధ్యము వహించుసంస్థగా పరిగణింపబ డుచు మనమహాసభయొక్క ఉద్దేశ్యములు అత్యంత వ్యాప్తములుగానుండును. ప్రజలయొక్క సాం ఘిక, విద్యావిషయిక, ఆర్థిక, రాజకీయసమస్య లన్నియు మహాసభయొక్క యుద్దేశ్యములలో చేరినవేయగును.

అపోహలకు తావులేదు.

"ఆంధ్రాభివృద్ధి [illegible] ప్రజల యిబ్బందులను తొలగించుటకు ప్రయత్నములు సల్పుచు ప్రజలకు తమహక్కులను బాధ్యతలను తెలుపుచు [illegible] కలుగునట్లు [illegible] మార్గ ములను [illegible]

[illegible]

ప్రపంచ పరిస్థితులు

[illegible]

శేయుట [illegible]

దేశభక్తి [illegible]

[illegible]

యుద్ధానంతరము రాబోవు నూతనవిధానమందు తమ అస్తిత్వమును నిలుపుకొనవలెనని వారుకోరింది నయెడల తమవిధానమును మార్చవలెను. కార్మిక [illegible] వారికన్న ఫలితమగు లాభమునందు [illegible] భాగము [illegible] అర్పించవలెనని [illegible] వచ్చును. ఈప్రవాహమును తమత్యాగముచే నరి [illegible] ధనికులు, భూస్వాములు గమనింతురని నమ్ముచు న్నాను.

తర్వాత శ్రీ అధ్యక్షులవారు యుద్ధమువల్ల హెచ్చుస్థరలను రైతులు అనుభవించనీయకుండ చేయుట అన్యాయమనియు, [illegible] ధనికులైనను, జాగీర్దా రులైనను, పెద్దజీతములవారలైనను, గొప్పఉద్యో గులైనను విధించుట న్యాయమనియు [illegible]

[illegible]

రైతుల సమస్యలు

[illegible]

(6-వ పేజీచూడుడి)

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర వైశాఖ బ॥ ౧ గురువారము

సమాజ సంస్కారమున కేమి గతి?

ప్రతి సమాజములోను కాలము గడచినకొద్ది మూఢాచార సిద్ధాంతములకే ముప్పువచ్చును. ఆదిలో ఏ సదుద్దేశముతో పెద్దలు లోక విషయమును నిర్ణయింతురో కాలాంతరమున నా విషయము మారిపోవును. కాని ప్రధానార్థమునకు పెడఅర్థమునుగు స్వార్థులు సాధించి విరుద్ధాచరణమును చేయుదురు. తుదకు మూలవస్తువు మాయమై దాని నీడమాత్రమే జనులకు లభ్యమగును. అట్టి సమయమందు సంఘనాయకు లేమిచేయుదురు? అనుకూలుడగు రాజున్నచో పెద్దలను పిలిచి మారినకాలానికి అవసరమగు మార్పులను సంఘశాసనములను చేయుదురు. చేసి వాటిని ప్రచారమందుంతును అని సభాసదుల పిలుచును. అదేవిధముగా ప్రాచీన హిందూరాజులు పలిక స్మృతికారులచేత గృహ్యసూత్రములను ధర్మశాస్త్రములను వ్రాయించి శాసించిరి. సంఘములో ఐకమత్యము, అభివృద్ధి కలుగుటకు దేశకాలనిమిత్తముల ననుసరించి ధర్మములను మార్చుకొనుటయే ముఖ్యమను గుర్తుగానుండును.

ఇది పూర్వకాలపు ముచ్చట. మధ్యకాలములో అనగా ముసల్మానులు గెలిచిన దేశములో నెట్టుండెను అని చెప్పలేకపోదుము. అకాలమందు కూడా శాస్త్రమందు మార్పులు కలిగెను. వృత్తులవల్లను కాలమందే నిబంధనకారులు బయలుదేరిరి. వారు శాస్త్రములలో మార్పులను చేసిరి. దేశ లస్మృతివంటి క్రొత్త స్మృతులు కూడా పుట్టెను. కొందరు వృద్ధ మహర్షులు కూడా అదేకాలమందే అవతరించిరి. వృద్ధపరాశర్యాదు లట్టివారే! పైగా మితాక్షరాది వ్యాఖ్యానములను వ్రాసినవారు. మూలములో లేని విషయాలను తమ వ్యాఖ్యానములందు చొప్పించిరి. ఆ వ్యాఖ్యానాలకే యిప్పుడు ప్రాధాన్యమున్నది.

ఇక తెల్లదొరలు మన దేశాన్ని పాలించిన తర్వాత స్వాతంత్ర్యమను ఆంగ్లదేశమే మనకు దేవలోకమయ్యెను. సప్తసముద్రాల ప్రివీకౌన్సిలులో కూర్చున్న ధర్మాసనాసీనులగు తెల్లదొరలు అక్కడి విబుధజనులవలన విన్నంత కన్నంత, అంతేకాదు. తమ చిత్తానికి నచ్చినట్లు హిందూధర్మశాస్త్రాలను తలక్రిందు చేసి తీర్పులిచ్చి న్యాయానికి మార్పులను చేసివేసిరి. పైగా ౧౮౬౦ సంవత్సరము నాటి మతస్వాతంత్ర్య శాసనము (Freedom of Religion Act of 1860) అనునట్టి శాసనాలను క్రైస్తవ మతప్రచారకులకు అనుగ్రహించి శాసించిరి. ఇట్టిమార్పు లెన్నియో జరుగుచున్నవి.

అవిచాలక పోయెను. అందుచేత ఇప్పుడు బ్రిటిషిండియాలో శాసనసభలో ఈ ౨౦ ఏండ్లలో ఎన్నో లెక్క లేనన్ని హిందూ సంప్రదాయాచార సంస్కరణములు శాసనముల ద్వారా జరిగెను. పైగా వివిధహిందూసంస్థానములలో అందు ముఖ్యముగా బరోడా, ఇండోరు, మైసూరు, తిరువాన్కూరు, గ్వాలియరు సంస్థానాలలో సంస్కరణ శాసనములు చాలా కలిగింపబడెను.

అన్నీ బాగున్నవికాని మన హైదరాబాదు ముచ్చటయేమి? మనకు సంస్కారం ఎందుకులే అని అంటారేమో? మనకున్నూ బ్రిటిషిండియా హిందువుల కున్నూ సంస్కృతి మతసంబంధ బాంధవ్యాలు జరుగునా లేక ఇక మీద నిలిచిపోవునా? హైదరాబాదు రాష్ట్రము ముట్టూ ఒక సముద్రము తవ్వి లంకాద్వీపముగా మార్పు చేసి లంకేశుని ద్వారపాలకులుగా పెట్టి బయటివారిని లోపలకు లోపలివారిని బయటకు పోకుండా శాసింపనున్నారా మరి? అదిలేనప్పుడు మనకును బ్రిటిషిండియా హిందువులకును ఇతర సంస్థాన హిందువులకును బంధుత్వ సంబంధమున్నప్పుడు మనమున్నూ వారితోపాటు నాగరికులగా మారవలసి యుండును. మార్పుకాదని మేము ఎన్నిమాటలు వ్రాయుదుమో అన్నిమాటలు పత్రికాంతరములచేత చివాట్లు తింటూ వచ్చినాము. చెడవకూడదు అని పుష్కలముగా లభించుచున్నవి! అయినా మా హెచ్చరికలను మేము భయపడకుండా చెప్పవలసినవారము. సంఘము అంగీకరించకపోతే మాకు మారిన నిమిత్తము చెప్పవలసినందులకు తృప్తియుండును. హైదరాబాదు రాష్ట్రము లోకూడా హిందువులలో భిన్నభిన్న కులాలలో అనులోమ ప్రతిలోమవివాహములు జరుగుచున్నవి. వారికి పుట్టినవారు అక్రమసంతానమే యగుదురా? భర్తల దౌర్జన్యాలవలన, నిష్కారణముగా లేక విచ్చికారణాలవలన, నపుంసకత్వాదికారణాలవలన భర్తలు భార్యలను పూర్తిగా వదిలివేస్తే భార్యలు విడాకులు కోరితే ఎవరిస్తారు? ఇవ్వనిచో స్త్రీ రెండవ పెండ్లి చేసికొన్నచో, ఆమెను, ఆమె భర్తను జైలులో వేయుదురు. దానికేమి సమాధానము? స్త్రీ ముసల్మానయితే లేక క్రైస్తవురాలయితే తీరిపోతుంది! సనాతనులారా! చూచినారా, మీ ప్రతిఘటన పరిణామము. సనాతనుల ప్రతిఘటనలన్నియు పరమతవ్యాప్తికనుకూలములు. ఇది యిప్పటి ముచ్చట కాదు లెండి. ౧౦౦౦ ఏండ్లనుండి ఈ అవస్థ చారిత్రకముగా చూచుచునే వచ్చుచున్నాము. ఏమి వచ్చినా పరమతములోనికి పోయేవరకు వచ్చింది. హరిజనుల నంటే సనాతనుల మూలమూడుగుల నుమనకెందుకు అంటారు. ఎవరికీ అంటని నా ఎగిరిపోయే సర్వస్వము చేయుచున్న ప్రాయశ్చిత్తాలతో పవిత్రులగుదురు! కాని ఆ హరిజనులు పరమతస్థులైతే ఏమైనను కాదు. హరిజనులు సవర్ణ ముసల్మానులకు (షేకు లంట) పరమయోగ్యులు. కావున పరమతవ్యాప్తికి మనమిచ్చే ఆహారాలు దోహదమిచ్చుచున్నవి.

మన హైదరాబాదుకు ఒక శాసనసభ కలదు. అది సర్ సాలార్జంగు కాలము నాటిది. అనగా ముసల్మానుల తండ్రులు విభ్రాజమానుల గారు మునినా ఏర్పడిన ట్టిది. అటువంటి యారువులలో (ప్రా)చారిత్ర వస్తు (పదవ్యనాలలో) సంఘటనలు అత్యంత సౌఖ్యమున్నవి. శాసనసభలో బాల్యవివాహాలు నిషేధ శాసనమువంటి దేమయ్యెనో మాశాసకులు మరచిపోలేదని తలచి స్మరణమాత్రముతో తృప్తిపడుచున్నాము. అట్టి శాసనసభలోను మరికొన్ని సంస్కార శాసనములు పడిపోయెను. ఇకమనకు నిష్కృతిలేదా? హైదరాబాదు రాష్ట్రములో హిందూ సమాజాభివృద్ధి కవసరమగు శాసనములు ఈయుగములో కానరాన్నా? ఈపరిస్థితికి ఏమి ప్రతీకారము? సనాతనులున్నూ సంస్కారులున్నూ దురభిమానమును వదలి స్వార్థమును వదలి కొంచమాలోచించవలసి. సంస్కారమును కోరే సమాజాలన్నియు ఆర్య సమాజము, ఆంధ్రమహాసభ, ఆంధ్రసారస్వతపరిషత్తు, మహాసభలు స్త్రీల సమాజములు, వివిధ కులసంఘాలు ఎన్నెన్నియో మాకు సంస్కారములు కావలెనని ఈ ౨౦ ఏండ్లనుండి కోర్తునా లు చేయుచునేయున్నవి. కాని ఏమున్నీ ఫలితములేదు! సంస్కారమును కోరే సమాజాలన్నీ చేరి ఒకమహాసంస్థను ఏర్పాటుచేసి దండప్రచండముగు ప్రయత్నములు చేసితీరవలెను. లేదా సమాజము విచ్ఛిన్నమగునని ఎరుగవలెను.

హైదరాబాదుకు సౌందర్య బట్ట

హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషను వారికి ౧౧ వ తేది మే, జూను, జులై నెలలలో ౧౦౦ లక్షల గజముల చౌకబట్ట రానున్నది. దీనిని రాష్ట్రములో అంతటను అమ్మకముకు పూనుకొనవలసిన వారలనుండి దరఖాస్తులు తెప్పించబడినవి. ఈ రాష్ట్రమును ౧౬ భాగములుగ చేసి, ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క ఏజంటును నియమించనైనది, ఆ ఒక్కొక్క భాగానికి ౨ ఒక్కొక్క కేంద్రము ఏర్పాటుచేయబడినది. ఆ కేంద్రములివి—

హైదరాబాదు, మహబూబునగరు, పెద్దపల్లి, నిజామాబాదు, ఖమ్మం, వరంగల్లు, లాతూరు, ఔరంగాబాదు, నాందేడు, బీదరు, గుల్బర్గా, రాయచూరు.

ఉస్మానియా విద్యాపీఠపు యింజనీరింగు డిగ్రీయగు 'బి.ఇ.' అను డిగ్రీని అఖిలభారతదేశపు యింజనీయుల సంస్థయగు ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ యింజనీర్సు [ఇండియా] వారు ఉస్మానియా విద్యాపీఠపు యింజనీరింగు కాలేజీ ప్రారంభమైనప్పటి నుండి అక్కడ చదివినవారలకు ఇచ్చే 'బి. ఇ.' డిగ్రీలను ఇపుడు ఒప్పుకొనినారు. ఇదివరలో ౧౯౩౦ సంవత్సరమునుండి ఇచ్చిన డిగ్రీలనుమాత్రమే ఒప్పుకొనియుండిరి. ఇపుడు ఉస్మానియా యింజనీరింగు డిగ్రీలుగలవారలు ఫెడరల్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్, ఇండియా ప్రభుత్వపు టపా, టెలిగ్రాఫు లశాఖ, పంజాబు మధ్యరాష్ట్రము, సంయుక్తరాష్ట్రము, సింధు, ఒరిస్సా, బెంగాలు, అనురాష్ట్రముల ప్రభుత్వములు, ఇండియా ప్రభుత్వపు రైలు లశాఖ పిలిచే యింజనీరు ఉద్యోగాలకు అభ్యర్థుల నిర్ణయించుటకై జరిపే పోటీలకు పోవుటకు అర్హులగుచున్నారు.

హైదరాబాదు మహారాష్ట్రపరిషత్తువారు ప్రొఫెసర్ సి.యస్. జోషిగారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వసంతకాలపు ఉపన్యాసముల సందర్భమున దాద్రేహైస్కూలులో మే ౧౭ వ తేది సోమవారమునాడు హైదరాబాదు ప్రజాపక్ష విద్యామహాసభయొక్క గౌరవకార్యదర్శియగు యస్. జి. గారు, బి.ఏ. ఎల్ ఎల్.బి. గారు ఉపన్యసించిరి. మొదట ఇండియాలో స్థాపితములైన విద్యాపీఠములు బొంబాయి, బెంగాలు, మద్రాసు రాష్ట్రములవారికై స్థాపించబడినవి. రాష్ట్రములను భాషలను అనుకూలముగా విభజించవలెనని సూచించిరి. తర్వాత వారు పూర్వమునుండి ప్రత్యేక మహారాష్ట్రవిద్యాపీఠస్థాపనకై చేయబడిన ప్రయత్నములను వివరీకరించిరి.

మహారాష్ట్ర విద్యాపీఠమును స్థాపించవలెనని మొదట లోకమాన్య తిలకుగారు చేసినసూచనను బొంబాయి రాష్ట్ర విద్యామహాసభవారు ౧౯౧౭ లో బలపరచిరి. ౧౯౩౫లో జయకర్ కమిటీవారు దాని ప్రయత్నమును పూనుకొనిరి. కాంగ్రెసు మంత్రివర్గము అధికారములోనుండినపుడు ఒక పార్సీ పెద్దమనిషి పూనాలో ఒకకళాశాలను విద్యాపీఠముగా మార్చుటకు రూ ౧౦ లక్షలిత్తుననెను. కాని అప్పుడు ప్రయత్నము సఫలమైనదిలేదు. ౧౯౪౨లో బొంబాయి ప్రభుత్వము ఇట్టివిద్యాపీఠస్థాపనసాధక బాధకములనుగురించి విచారించుటకు జయకర్ కమిటీని నియోగించెను. అట్టిమహారాష్ట్రవిద్యాపీఠము ఏర్పడుటకు హైదరాబాదు మహారాష్ట్రులు తోడ్పడవలెననియు, అప్పుడే సభకు మహారాష్ట్రభాషలో విద్యాబోధ జరుగునను గాయకగారు చెప్పిరి.

బియ్యపుధర తగ్గగలదు

హైదరాబాదుకు ప్రతినెల 30 వేల బస్తాల బియ్యము బ్రిటిషిండియానుండి దిగుమతిచేయబడుచుండెను, ఇప్పుడా దిగుమతులు ఆపబడినందువల్ల బియ్యపుధర హెచ్చినది. మళ్లీ బ్రిటిషిండియానుండి బియ్యమును దిగుమతి చేయగలరు. ఇంతేగాక హైదరాబాదుకు ౧౦ లక్షల బస్తాల గోధుమలు రానున్నవి. ఈ కారణముల బియ్యపుధర దిగిపోగలదను ఆశయున్నది.

సికింద్రాబాదులో వై.యం.సి. ఏ. వారి యాజమాన్యమున మే ౧౫ సోమవారంనాడు రావుసాహెబు భరతదాస్‌గారి అధ్యక్షతలో విద్యార్థులు మహానుభావుల పరిష్కరించునున్నవి ఆలోచనలు జరిగినవి. ఈసమస్యాపరిష్కారములో పనిచేయుటకు వాలంటీర్లను జమచేయుటకై ఇ. ఈశ్వరరావుగారు తాత్కాలిక కార్యదర్శిగగల ఒక ఉపసంఘము నియుక్తమయ్యెను. ఇట్టివిషయములలో ఇండియాలో ఇతరత్ర పనిచేయుచున్న సంస్థలను విచారించి నివేదికను జూను ౧౫వ తేదిలోగా సమర్పించవలెనని కార్యదర్శిగారు కోరబడిరి.

...

ఇప్పుడు హైదరాబాదునగరంలో స్థాపితము లగుచున్న కంపెనీల వాటాలకొరకు లాభాశాతములు విపరీతముగా హెచ్చించుచున్నారు. జాబితా మిషను నిజాం ప్రభుత్వము వారు వాటాలకొరకు ఎక్కువధరలనుపెట్టికొనక వాటాలను పంచిపెట్టవలెనని సలహా నిచ్చుచున్నారు. మరికొన్ని వాటాల డెలివరీనివెయునే తీసికొనవలెనని కోరుచున్నారు.

...

ఫెడరల్ కోర్టు ప్రధానన్యాయమూర్తిగారిని సర్ మారిస్ గ్వయరు నియమింపబడుచున్న సర్. యస్. వరదాచారియర్ గారు మే ౨౦ వ తేదిన బుధవారంలో హైదరాబాదు (దక్కను) నగరానికి రానున్నారు.

...

హైదరాబాదు సంస్థానపు మహారాష్ట్ర మహాసభ భాయీ కొన్ని నాల్గవ సమావేశమును ఔరంగాబాదులో జూను ౧౯, ౨౦ తేదిలలో శ్రీయుత శ్రీధర్ నాయక్ గారి అధ్యక్షతక్రింద జరుపుటకై ప్రభుత్వము వారు అనుమతినిచ్చినట్లు తెలియుచున్నది.

...

"జాతీయవంరక్షక గృహపరిశ్రమలవల్ల ప్రయోజనము" అనువిషయమును గురించి హైదరాబాదు రేడియోలో ఉపన్యసించుటకువచ్చియుండిన అఖిలభారత గ్రామపరిశ్రమలసంఘము (వర్ధా) యొక్క కార్యాలయమునకు జెండర్ వి. విశ్వేశ్వరరావుగారు "దక్కన్ క్రానికల్" పత్రిక ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చుచు, ఇప్పుడు యుద్ధమువల్ల గృహపరిశ్రమలనుద్ధరించుటకు మంచి అవకాశము చిక్కినదనియు, కానియుద్ధకాలమునందు ఏర్పడిన అవసరములను తీర్చుకొనుటకు చాలినంతమట్టుకేకాక, భారతదేశములో నుండే మనిషి వారందరికిని సరిపోవునట్టి ఈచిన్న పరిశ్రమలభివృద్ధిచేయుట సాగించవలెననియు, వర్ధాలో అఖిలభారత సంఘమువారు చేసిన ప్రారంభమునుసరించి ప్రజలు పట్టువంపించుట, తేనెటీగలను పెంచుట, కాగితము చేయుట, నూనెతీయుట మున్నగు చిన్నగృహపరిశ్రమలను ఉద్ధరించవలెననియు చెప్పిరి. ఇటువంటి నిజాం ప్రభుత్వమువారు ఈవిషయమునచేయుచున్న ప్రయత్నములను మెచ్చుకొనిరి. రావుగారు మే ౧౯ వ తేది సాయంకాలము వర్ధాకు వెళ్లిపోయిరి.

...

హైదరాబాదు మోటారులయజమానులు ఆహారపదార్థాల సరఫరా శాఖ డైరెక్టరుగారివద్దకు మే ౧౯వ తేదిన పోయి పెట్రోలు రేషనింగును గురించి తమకష్టములను గమనించవలెనని మొఱపెట్టుకొనిరి.

రాయచూరు జిల్లా మున్సిపాలిటీవల చేయబడిన తీర్మానము మే ౨౨ వ తేదిన "ప్రజ" యను కన్నడవారపత్రిక కార్యాలయమందు సన్మానము చేయబడెను. సభాధ్యక్షుడు సమాధానమిచ్చుచు తాము నిర్మాణకార్యక్రమము చేయగలమనిరి. అందు స్టేటు కాంగ్రెసుపై నిషేధమును తొలగించుటకు సభలును, ప్రజానాయకులును ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేయవలెననిరి.

విద్యాపీఠపు ఆస్తి జప్తు

అహమ్మదాబాదు మే ౨౧

గుజరాతు విద్యాపీఠపు అధికారులు ప్రభుత్వమునకు చెల్లించవలసిన రూ ౩,౭౨౯ లను ఎన్నికోరినను చెల్లించనందున పోయిన నాలుగు నెలలనుండి స్వాధీనపరచుచు, ఆ విద్యాపీఠపు వస్తుని దివానివారు అధికారులు స్వాధీనము చేసికొనిరి. (ఆ.ప్ర)

టూనిసియాదినము

గతిశుక్రవారము టూనిసియాదినము సికింద్రాబాదు, హైదరాబాదులలో జరుపబడినది. హైదరాబాదునగరంలో ఫతేమైదానంలో మంత్రి నిజాం ప్రభుత్వగారి ఛిదు బహాదురు ఆధ్వర్యమున రాజాగారి సమక్షంలో సైనిక పోటీలు జరిగినవి. మొదటిదినం జాహిమా...ఉనుడ్డ ప్రధానమంత్రియగు నవాబు సాహెబ్ బహాదూరు తిలకించిరి.

కరువుకాలము

[ఒంగోలు] వైశాఖ ౨౩

గుల్బర్గాలోని కొడంగలు అను మాగ్రామములో చాపుల్లో బొప్పిగా నీళ్లు అంటకిరించి సరిగా దొరకవు. సీమచవుడు ధాన్యాల వస్త్రాలకు తెప్పవలసికాదు. ఉపవాసము నగ్నవస్త్రచీకటి గడి ప్రాప్తించుచున్నది. వాటిని ప్రభుత్వంవారు సవరించవలసియున్నది.

మాతహసీల్ దారుగారికి పేరునూటికి మార్పు అయినది.

రైలు ప్రమాదము

మే ౨౧ వ తేదీన జాలేశ్వర్ స్టేషనులో రెండు రైలుబండ్లు ఢీకొనుటవల్ల ౧౬మంది చచ్చిరి, ౩౬మంది గాయపడిరి, ౧౨మంది స్థితి ప్రమాదకరంగా ఉన్నది.

మళ్లీ ఇండియాకు క్రిప్సుగారు

క్రిప్సుగారు మళ్లీ ఇండియాకు రావలెనని ఇష్టపడుచున్నారట. "మాంచెస్టర్ గార్డియన్" అను ఇంగ్లీషుపత్రిక యొక్క ఢిల్లీ విలేఖరి భారతీయులందరికిని సమ్మతముకాగల ౩ వాంఛముల ప్రణాళికనొకదానిని సూచించి నాడట. కాని బ్రిటిషు రాజ్యాంగకర్తలు అప్రణాళిక అనిశ్చయముగానున్నదని అభిప్రాయపడినారు.

చైనాలో పారిపోతూ సేనలు

చైనాలో జపానీయసేనల వెనుక జపానీయు పారిపోతూ సేనలనుతరిమినారు. ఉత్తర హూనానులో దొంగమార్గమున వస్తువులు పట్టుకొనుట, చైనాలోనుండి సేనలు ముందుకు మైనపు రాదు తగ్గుచున్నది. దక్షిణహుపేలో జపానీయులు ౩౦౦౦౦ సేనను వినియోగించినారు.

ఆహారపదార్థాల వ్యాపారములపై నిరోధముల తొలగింపు

ఇండియాఆహారనియంత్రణంలో బియ్యము సరిగా దొరుకుటలేదు, కాబట్టి ఇండియా ప్రభుత్వమువారు అస్సాం, బెంగాలు, బీహారు, ఒరిస్సా, తూర్పు సంస్థానాలలోనున్న ఆహారధాన్యముల వ్యాపారమును సంబంధములను మే ౧౮వ తేదినుండి తొలగునట్లు నిర్ణయించినారు.

ఆదనపులాభాలపన్ను ఆర్డినెన్సు

ఆదనపులాభాలలో నూటికి ౧౯ / ౧౦ వంతున లెక్క తక్కువవంతెయు ప్రభుత్వమువారి కోశములోనికి వచ్చునట్లు చేయుటకై ఒక ఆర్డినెన్సు నేటిపరిస్థితులలో పుట్టుకొచ్చుచున్నది. భారతదేశరక్షణ నియమావళికి మరియొక నియమము క్రొత్తగా ఇండియా ప్రభుత్వమువారిచే చేయబడినది. మొదటిఆర్డినెన్సును సంస్థానాలకు వర్తింపచేయబడినను నామమాత్రమునుండెను.

ఇండియాప్రభుత్వమువారి అనుమతినిపొందక బ్రిటిషు ఇండియాలో ప్రవేశించేవ్యవహారములకు నియమాలు ఏర్పాటుచేయబడినవి.

రైలు ప్రమాదము

బొంబాయి సెంట్రల్ స్టేషనులో మే ౨౧ వ తేదీ ఉదయము ... మెయిలు ప్లాట్‌ఫారమునకు వచ్చుచుండగా, ౧౩ మంది ప్రయాణికులు, ఒక వైర్ మెన్, ప్లాట్ ఫారము పైనున్న ఒకరు గాయపడిరి. ఇద్దరికి పెద్దగాయమైనది.

—శ్రీ పెరర్ జన్ల

గ్రామదుస్థితి

(ఓ-వి)౧౯-౪-౫౨ ఫ. యనుపల్లి గ్రామం పై గ్రామము వరంగల్ తాలూకాలో చేరినది. ఈ గ్రామజనసంఖ్య సుమారు (౫౦౦) యుండును. ప్రతి సంవత్సరము (రు౪౦౦౦) మాలుగుజారి వసూలగుచున్నది. ప్రతిసంవత్సరము నూ (౨౫౦) లో కల్ ఫండువసూలగును. కానియిట్టి గ్రామములో యెలాటిపారిశుధ్యప్రపఏర్పాటు లేదు. త్రోవలు అధ్వాన్నముగాయున్నవి. వీటినిబాగుపరుచుట అత్యావసరము. పెంటపోగులు పల్లెపర్వతములవలె కనిపించుచున్నవి. ఇట్టిపెంట పోగులు గ్రామమువెలుపల వేయుటకు ఏర్పాటుచేయుట అత్యావసరము. లేనిచో మలేరియా హైజా మొదలగు మారి వుపద్రవములు కల్గుటలో సందేహము లేదు. గ్రామములో ఒకసర్కారి పాఠశాలకూడ లేదు. పిల్లలు పశువులకాపరులై విద్యావిహీనులగుచున్నారు. కావునసర్కారువారు పిల్లలపైదయగలిగి ఒక పాఠశాలఏర్పాటుచేయుట ముఖ్యావసరము. బీద ప్రజలకు ఆహారమునుకొరకై ఉపవాసముల పాలగుచున్నారు.

ఆంధ్రమహాసభ

వరంగల్ జిల్లా స్థానికకమిటీ క్రొత్త ఎన్నికలు

వరంగల్ జిల్లాలో కొన్ని ప్రాంతములయందు స్థానిక కార్యకర్తలు నూతనపట్టి గ్రామసంఘములు ఏర్పాటుచేసి కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు జరుపుచున్నట్లు తెలియుచున్నది. ౨౩-౩-౫౨ తారీఖున సమావేశమైన జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశములో యీజిల్లాకు సంబంధించిన నియమావళి తయారుచేయబడినది. దానిప్రతులు తాలూకాసంఘములకు పంపబడినవి. కాన స్థానిక కార్యకర్తలకు తాలూకాసంఘమునుండి నియమావళిప్రతి నొకదానిని పొంది నియమావళి అనుసారము స్థానికసంఘములయొక్క క్రొత్త ఎన్నికలు రాబోవు ఆంధ్రమహాసభ అనంతరము జరుపవలయుననియు, ఈవర్గములో తాలూకాసంఘములు కూడా తగు శ్రద్ధ తీసికొనవలయునని మనవిచేయుచున్నాను.

సం॥ కేశవరావు
వరంగల్ జిల్లా అధ్యక్షుడు.

చలకుర్తి ఆర్యసమాజముయొక్క ప్రథమ వార్షికోత్సవము

స్వస్తిశ్రీ సుభానుసం॥ జ్యేష్ఠశు-౧౫ పరియు ౧౯ అర్ధిబెహిస్తు సన్ ౧౩౫౨ ఫసలి గురు శుక్రవారములయందు ఉత్సవముజరుపబడును. ఈసభకు భద్రశీలుగారు (సిద్ధాంతి), రుద్రదేవ (సిద్ధాంతరత్న), మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు, రఘునాథసింహాగార్లు విచ్చేయుదురుగాన ఆర్యాంధ్రులందరు పాల్గొన ప్రార్థన.

మందకొండ రాములు,
మంత్రి ఆర్యసమాజము,
చలకుర్తి (తాలూక మిర్యాలగూడెము)

సదాశివపేట

ఆర్యసామాజిక కార్యకర్తలపై అభియోగమునుకొట్టివేయుట

(స్వ-వి) ౬-౫-౫౨ఫ.

ఆర్యసమాజ కార్యకర్తలపై పోలీసువారు ౭ నెలలనుండి పెట్టిన అభియోగము చాలకాలము ప్రారంభమై సుమారు మునిసిపల్ కోర్టులో నడచె ను. తెంఖున్నాడు ౧౩౫౨ ఫ. న్యాయాధికారి ప్రతివాదులగు ఆర్యసమాజకార్యకర్తలగు వి. శివరామయ్య శ్రీ కె. రామయ్య, శ్రీ కోటేశ్వరరావుమాష్టరుగారలను నిర్దోషులని తెలుపుచు మోపిన నేరము నుండి విముక్తులనుచేసిరి. అభియోగము కొట్టివేయబడినది. ఈఅభియోగములో ప్రతివాదులపక్షమున ఆర్యప్రతినిధిసభవారు, శ్రీ డి. రామకిషన్ పటేలుగారు శ్రీ దిగంబర్ రావు బిందుకర్, శ్రీ జి. రాంరెడ్డి వకీలు (సంగారెడ్డి) సహాయపడిరి.

రామమందిరము

ఆర్య-హిందు గ్రంథాలయమువారు గ్రంథాలయవార్షికోత్సవమును, మెదకుజిల్లా కాన్ఫరెన్సు సల్పుటకు పలుప్రయత్నములు చేయుచున్నారు. అందు శ్రీ సనాతన పం. మాధవాచారిని రప్పించుటకు ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవి. శ్రీవారు గంతారీసుకొనగలరని నమ్ముచున్నారు. సభాధ్యక్షులుగా శ్రీ రాజా బహద్దర్ వెంకట్రామారెడ్డిగారినియోగించగలరని తెలియుచున్నది. ఆర్యసమాజమువారిపక్షమున శ్రీ పం. మాధవాచారిగారికి స్వాగతము చెప్పుటకు ఏర్పాటులు జరుగుచున్నవి.

సోవియట్ రష్యాలో ముసల్మానుల రాష్ట్రములస్థితి

ఆర్థిక, వైజ్ఞానికాభివృద్ధులు; శత్రువు ఎదుట రాజకీయైకమత్యము

స్వదేశముయొక్క స్వాతంత్ర్యము కొఱకును, గౌరవము కొఱకును హిట్లరుయొక్క సేనలతో ఘోరయుద్ధముచేయుచున్న రష్యారాజ్యప్రజలలో ఉజ్బెక్‌లు, తజిక్‌లు, తార్తారులు, కాజక్‌లు, దాఘెస్థాన్ ప్రజలు, అజర్‌బైజాన్ ప్రజలు మున్నగు ముసల్మానులు గలరు. యుక్రేనియనులు, జార్జియనులు, ఇతర జాతులవారలును రష్యనులతోకూడి చేరి ఫాసిస్టులకు కొట్టివేత దెబ్బ తీయుచు, రష్యాభూమిని జర్మనుల దాస్యమునుండి విమోచనచేయుటకు తోడ్పడుచున్నారు.

ముస్లింప్రజలు తమ రష్యామాతృభూమిమీద అపారమైనభక్తిని గలిగియున్నారు.

ముసల్మానురాష్ట్రాల స్వాతంత్ర్యము.

రష్యాప్రభుత్వము అధికారమును గాంచగానే ముసల్మాను ప్రజలు తమ స్వాతంత్ర్యమునుపొంది స్వతంత్రములును, సుఖవంతములును, వృద్ధిపరశస్తములును అగుప్రజాస్వామిక ప్రభుత్వములకు అధిపతులు అయినారు. రష్యాలో ముసల్మాను ప్రజలు ఎక్కువగానుండు ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్, కిర్ఘిజియా, అజర్‌బెయిజాన్ అనుప్రజాస్వామిక రాజ్యములు ఇటీవల కొద్దిసంవత్సరములలో గుర్తుపట్టుటకైనను వీలుకానంత మారిపోయినవి. కొద్దికాలముక్రిందటనే ఈప్రజాస్వామిక రాజ్యములు జారుకాలమునాటి రష్యాయొక్క సామ్రాజ్యభాగములు. ఆనాడు ఆరాజ్యముల నికృష్టమైనదారిద్ర్యదశ మాటవరుసకు వాటిప్రజల సంస్కృతి సహస్ర సంవత్సరముల కాలమునుండి ఉంటున్నదైనను, వారలకు మానవమాత్రులైనవారలకెల్ల ఉండవలసిన కనీసపుహక్కులైనను లేకుండ చేయబడియుండుటచే వారలనుభవించిన అవమానము ఇంతింతయని చెప్పవలని గాకుండెను.

ఆర్థికాభివృద్ధి

వాంల ఆనాటిస్థితికిని నేటిస్థితికిని ఎంతోభేదమున్నది. జారుకాలపురష్యాలో దారిద్ర్యోపహతములై వినాశములోనుండిన ఈరాజ్యములు పోయిన పాతిక ఏండ్లలో సంపద్వృద్ధియు, సంస్కారాభివృద్ధియుగల ప్రజాస్వామిక రాజ్యములైనవి. ఉజ్బెకిస్థాన్‌లో పరిశ్రమలలో విశేషముగనూలు పరిశ్రమ వేగముగనభివృద్ధికి వచ్చినది. ఈప్రజాస్వామిక రాజ్యములో ప్రత్తిపంట ౧౯౧౩లోకంటె మూడింతలైనది. ఈరాజ్యములో ప్రత్తిపొలము లన్నియు ప్రభుత్వపు సొత్తుగా పరిగణింపబడినవి. ఎవరి భూఖండములను వారికిష్టమైనట్లుగాక చిన్న ఖండములన్నిటిని కలిపి సహకారపద్ధతిలో సాగుబడిచేయించుటవల్ల రష్యాదేశమునుండి యిప్పుడు లభించినదైనది. ఉజ్బెకిస్థాన్‌లో పెద్దపెట్టుబడులతో నిర్వహింపబడుచున్న పరిశ్రమలవల్ల ౧౯౧౩లోకంటె ౫-౬ వంతున ఎక్కువ సరకు లభించుచున్నది.

విద్యలో ఈప్రజాస్వామిక రాజ్యము చాల అభివృద్ధిజెందినది. ఇపుడిక్కడ ౧౯౧౩లో ఉన్న వాటికంటె ౫౨ రెట్లు ఎక్కువబళ్లున్నవని చెప్పవచ్చును. ఈప్రజాస్వామికములో ఉన్న ౬ పాఠశాలలును ౧౧౦ సాంకేతిక విద్యాలయములును, ౧౯౦ దేశీయవార్త పత్రికలును ఉన్నవి.

తజిక్‌స్థాన్

తజికిస్థాన్‌లో పరిశ్రమలయొక్కయు, సంస్కృతియొక్కయు అభివృద్ధిమాత్రము ఇంతకంటె తక్కువగానున్నదా? లేదు. సోవియట్ అధికారము స్థాపించుటకుపూర్వము, ఆ ప్రజాస్వామిక రాజ్యమంతటను ౨౦౦మంది పారిశ్రామిక కార్మికులు మాత్రమేయుండిరి. ౧౯౩౭లో ఆప్రజాస్వామిక రాజ్యపరిశ్రమలయందు నియుక్తులైనవారల సంఖ్య ౬౨౦౦౦కు హెచ్చినది. నేయ్యమువల్లపండు పంటలను, ప్రత్తిని సరకులనుగ చేయుట, పండ్లను ఎండించి నిలవచేయుట—ఇవి ఈప్రజాస్వామిక రాజ్యముయొక్క ప్రధానపరిశ్రమలు, గనులనుండిబొగ్గును తీయుట, అనేకలోహములనుతీయుట, నూనెలను తీయుట—ఇవియును ముఖ్యపరిశ్రమలే.

సోవియట్ అధికారమును స్థాపించుటకుపూర్వము తజిక్‌స్థానములో ప్రతి ౧౦౦ మందిలో ఒక్కరు మాత్రమే చదువను వ్రాయను శక్తిగలవారలు. నేడు ప్రతి ౧౦౦మందిజనులు అక్షరాస్యులు. ౩౦ హైస్కూళ్లును, సాంకేతికశాలలును, ఇతర ప్రజాస్వామిక రాజ్యములలో నున్నవి,

కిర్ఘిజియా రాజ్యము

కిర్ఘిజియా సోవియట్‌లో ప్రజాస్వామిక రాజ్యముగ ఏర్పడకముందు అక్కడ పరిశ్రమలేలేకుండెను. ౧౯౩౨లో గానిపరిశ్రమలవల్ల ౧౩కోట్ల నాలుగుల రూబిల్ నాణెములవిలువగలసరకు తయారుచేయబడినది. మందలనుపెంచుట ఈ ప్రజాస్వామిక రాజ్యమందు అన్నిటిలోకి ముఖ్యమైన వ్యవసాయపరిశ్రమ. సోవియట్‌పద్ధతి ఏర్పడుటకుముందుకిర్ఘిజియాలో అక్షరాస్యుడొక్కడైనను లేకుండెను. ఇప్పుడో ప్రతిశతి ౭౦మంది వ్రాయను చదువను నేర్చినవారైయున్నారు. ఈప్రజాస్వామికమందు అనేకవిద్యాపీఠములును, కళాశాలలును ఉన్నవి.

కాజక్‌స్థాన్

కాజక్‌స్థాన్ నేడుమంచివృద్ధిలోనున్న ప్రజాస్వామిక రాజ్యము. దీనియందు సమృద్ధిగ లభించు సంపదయంతయు యుద్ధపు పనులలో ఉపయోగపడునట్లు దేశమునకర్పితమైనది. ఈప్రజాస్వామిక రాజ్యములో బొగ్గుగనులును, ఇతర లోహములు సమృద్ధిగనున్నవి. ఈరాజ్యములో పెద్దపరిశ్రమలచే తయారైనసరకు ౧౯౧౩లోకంటె ౧౯ రెట్లు హెచ్చినది. ఈరాజ్యములోచాల విస్తీర్ణ ప్రదేశములు పెద్దపశువులమందలకు సమృద్ధిగా మేతనిచ్చు మేత బీళ్లుచేయబడినవి. పోయినపదియేండ్ల కాలములో ఈరాజ్యములపశువులసంఖ్య ప్రతిశతి౧౫౦వంతున హెచ్చినది.

ఈరాజ్యముయొక్కసంపద వృద్ధియైనది మొదలు సంస్కృతికూడ వృద్ధికాజొచ్చినది. సోవియటువ్యవస్థనేర్పడుటకుముందుఆరాజ్యప్రజలలో ప్రతిశతిఇద్దరోముగ్గురోమాత్రమే వ్రాయను చదువను తెలిసినవారలైయుండిరి. ఇప్పుడు ప్రతిశతి ౭౭ మంది అక్షరాస్యులైయున్నారు. ౧౯౧౩నుండి ఉన్నత పాఠశాలలసంఖ్య పదిరెట్లైనది. కాజక్‌స్థాన్‌లో సైన్సులఅకాడమీకి శాఖగానుండేటిసంస్థ గలదు.

అజర్‌బెయిదియాన్

ఇటీవలకొద్దియేండ్లలో అజర్‌బెయిదియాన్ రాజ్యముపరిశ్రమలను వృద్ధిచాలవానికెక్కినదైనది. ఇక్కడిగనులలో చమురు సమృద్ధిగ దొరకుచున్నది. ఈచమురే సోవియట్ ప్రభుత్వమునకు ప్రధానాధారమైనది. ఇక్కడిపరిశ్రమలవల్ల ఇపుడు ౧౯౧౩లోకంటె ఆరింతలెక్కువసరకు ఉత్పత్తియగుచున్నది.

ఈరాజ్యములో తేయాకుతోటలు, ద్రాక్షరసము గలపండ్లతోటలు ఎక్కువగా వృద్ధిజెందినవి. ఈ రాజ్యము సోవియట్ ప్రజాస్వామికము కాకముందు ఇక్కడ ఒకటైనను కళాశాలగాని, విద్యాపీఠముగాని లేకుండెను. ఇప్పుడిచటనున్నపాఠశాలలు, ఉన్నతకళాశాలలు, సైన్సుపరిశోధనశాలలు, వార్తాపత్రికలును ఉన్నవి. ఈదేశము యొక్క సంపదయు, విద్యయు ఇంతగొప్పగా వృద్ధిజెందుటవలన ముసల్మానుప్రజలజీవితములో సంపూర్ణమైన మార్పుకలిగినది.

ముస్లింస్త్రీలు

కొద్దికాలముక్రిందట ముసల్మానుస్త్రీకి మానవమాత్రునికుండవలసిన హక్కులేవియు లేకుండెను. నేడుసోవియట్‌లో ముసల్మానుస్త్రీసంస్కారమునకభివృద్ధిజెంది సంఘములోపురుషులతో సమానస్థానమునకెగసి దేశజీవితమునభాగముచేసికొనుటయందు పురుషులతోపాటు యత్నించుచున్నారు.

సోవియట్‌రాజ్యములో నివసించుముసల్మానుజనులు ఆర్థికముగను ఎక్కువగాఅభివృద్ధిజెందుచున్నారు. ఎంతోకష్టపడిసాధించిన తమఅభివృద్ధులను రక్షించుకొనుటకు నేడుపోరాడుచున్నారు. ఇప్పటిమహాదేశభక్తయుద్ధమునందు ముసల్మానుప్రజలు ఇతరరష్యాప్రజలతో చేరికొని వారితోడుగా నిలిచి నాజీదురాక్రమణదారులను ప్రతిఘటించుచున్నారు. ఎందుకనగా హిట్లరుతో యుద్ధముచేయుటవల్ల తమభూమిని, తమకుటుంబములను, తమఇండ్లను, తమజాత్యమును, తమస్వాతంత్ర్యమును రక్షించుకొనుటకనియే వారెరుగుదురు.

రష్యాలో జర్మనులు క్రొత్తపోటు ప్రారంభింతురా?

మాస్కోనుండి బ్రిటిషు సేనలు తేచిపోవట

[illegible]

టూనిసియా

[illegible]

భారతీయులప్రతిభ

[illegible]

[illegible]

ఇటలీవారి భయము

[illegible]

మీ దేశమీ భయపడవలసిన పనిలేదు. మేము ... దేశమును కొల్లగొట్ట యత్నించుచున్నారట.

[illegible]

దక్షిణాఫ్రికాలో క్రొత్త ఎన్నికలు

[illegible]

బర్మా

బర్మాలో బ్రిటిషువారి సేనలు మాంగ్డానుండి ... [illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible] ... ను వేయుచు అక్కడి జపానీయసేనల సంపదకు నష్టములను కలిగించుచున్నవి

మూడు పసిఫిక్ సముద్రంలో అమెరికావారి యుద్ధనౌకలను ఇటీవల ముంచివేసినవి. ఒక జపానీయ జలాంతర్గామి సౌత్ క్వీన్సులాండు తీరము పైని ఆస్ట్రేలియావారి హాస్పిటల్ నౌకను ముంచివేసినది.

జర్మనీలో రెండు ఆనకట్టల నష్టములు

బ్రిటిషువిమానాలు ప్రతిరోజు జర్మనీ ఆక్రమించియున్న ఫ్రాన్సు, హాలెండుమున్నగు దేశాలమీదను జర్మనీవారి యుద్ధపరిశ్రమలమీదను గట్టిపోటులను వేయుచున్నవి. [illegible]

[illegible]

వివిధములు

[illegible]

[illegible]

రాజకీయ గ్రంథములు

1.	మనలెనిన్	0- 7-0
2.	ఫేసిస్టు ప్రతికూలగీతాలు	0- 7-6
3.	గెరిల్లా	0- 7-6
4.	చైనా గెరిల్లా యోధులు	0- 6-6
5.	రెడ్ ఆర్మీ	0- 5-0
6.	లెనిన్ జండాక్రింద	0- 4-0
7.	సోవియట్ స్త్రీ	0-15-0
8.	పారిస్ కమ్యూన్	0-10-0
9.	సోవియట్ వీరవనితలు	0- 4-0
10.	జపానుసామ్రాజ్యకాంక్ష	0-11-6
11.	బీర్బదున్నారు	1- 9-0
12.	నాడు నేడు	1- 9-0
13.	ప్రభుత్వధనము, మన బీదలనము	0-12-6
13.	చైనా జాతీయోద్యమము (రెండుభాగములు)	2- 8-0
15.	అమెరికా సంయుక్త రాష్ట్రములు	3- 0-0
16.	ఫ్రెంచిస్వాతంత్ర్యవిజయము	2- 0.0
	అణాగ్రంథమాల:-	
	ఖాదీ	0 1-2
	బమ్మెరపోతన	0-1-2
	ఆమరణశిక్ష, నాశికలు	0-1-2
	ప్రతిఫలము	0-1-2
	కాళోజీకథ	0-1.2
	పోస్టేజి ప్రత్యేకము	

చందా వివరాలు
సంవత్సరము చందా 5 హాలి రూపాయలు
ఆరునెలలకు „ 3-౦౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా కల్దారు
విడి ప్రతిక ౦-౧-౭
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Volu 18 — No 4 | Published on every Monday and Thursday Hyderabad Dn | 24 5—1943

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహాసభ అధ్యక్షోపన్యాసము

[మొదటిపేజీ తరువాయి]

తెలగాణా సాహిత్యాభ్యాలికంగా ఇవ్వబడు చున్నది. [illegible] ఖాళ్సా, సర్ఫ్ ఖాసు జాగీర్లని ప్రత్యేకవిధానములు, అందుకూడా [illegible] ఆయకట్టు [illegible] మాలీలు నామమాత్రమైనవి. [illegible]

[illegible]

జాగీర్ల ప్రజలు

జాగీర్ల ప్రజలపరిపాలనము ఒక కేంద్రమునుండి జరుగునట్లు చేయవలెను. [illegible] జాగీరుదారుల అధికారములు [illegible] ప్రభుత్వమువారికి తెలుపుకొనిరి. అనియమావళి పర్యవసానము తెలియుటలేదు.

ప్రభుత్వోద్యోగము

ఆనాడు ఉద్యోగాలకు [illegible] ఉద్యోగులు సామాన్యులవలెనే [illegible] వారి అనుభవానికి లేదు. ఇందుకై ప్రభుత్వోద్యోగాలకు [illegible] సభ్యులతో నిర్మితమైనది. అన్ని శాఖల ఉద్యోగుల [illegible] మొదలగు నియమముల అవకాశము [illegible]

విద్య

నిర్బంధప్రారంభవిద్య నేర్పాటుచేయవలెను. విద్యను ప్రారంభమునుండి [illegible] మాతృభాషలలో నే [illegible] పాఠశాలలలో [illegible] హైదరాబాదులోని [illegible] విద్యాపీఠము [illegible] ఇది అన్యాయము.

ముగింపు

[illegible] "బలుదటిసిద్ధాంతములను, తత్త్వములను ప్రవేశపెట్టి [illegible] కొనసాగించవలెను [illegible] [illegible] ప్రజాహితజీవన ముకావలెనని [illegible] మనవి చేయుచున్నాను" అని ముగించిరి.

మధ్యధరాసముద్రంలో ఆఫ్రికా సముద్రతీరమున [illegible] ఆంగ్లేయ [illegible] గల్లీపోలి [illegible] బ్రిటిషువారి సేనలు ఆక్రమించినవి.

ఇటాలీయులు బ్రిటిషుమిత్రమండలి వారికి [illegible] గవలెనని ఇటాలీయనాయకులు [illegible] హిట్లరు ముసోలినిని బెదరించినట్లు ఒకవదంతి.

జర్మనులు మధ్యధరాసముద్రంలో నుండి తమనౌకాదళములను ఇటలీలోనుండి సేనలను తొలగించిచే యుచున్నారని వినబడుచున్నది.

అమెరికావారిసేనలు, నౌకాదళములలో అధికభాగము పసిఫిక్‌ప్రదేశంలో నున్నది.

ఇపుడు హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ [illegible] అమ్ముచున్న కొన్నులు బజారులో [illegible] మంచివియు [illegible] నాటి [illegible] తెలుపుచున్నది. [illegible] సగముభాగమును ఈ కంపెనీవారు [illegible] ఔరంగాబాదు, [illegible] నాందేడు, పర్బణి, జాల్నా, [illegible] లాతూరు, ఉస్మానాబాదు, బీదరు, కరీంనగరు, నిజామాబాదులలో ఈ కంపెనీగోదాములు స్థాపింపబడినవా? [illegible]

కావలెను

"తెలుగు ప్రధానభాషగా గల పాఠశాలలో ఇంగ్లీషు గణితము, చరిత్ర భూగోళము, వ్యాకరణము నిర్వహణము బోధించుటకై, బి.ఏ. ఇంటర్మీడియేటు, మెట్రిక్ ప్యాసైన శిక్షణపొందిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కావలెనన్నారు. కనుక, వయసు, యోగ్యతలు, అనుభవము, కావలసిన జీతము తెలుపుచు దరఖాస్తులు పంపుకోవలెను.

కార్యదర్శి
బాలికల ఉన్నతపాఠశాల
నారాయణగూడెము
హైదరాబాదు.

ప్రకటన

[illegible]

[illegible]

హి. ఘ. ప. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

ప్యాసెంజరు రైళ్ళ కాలములలో మార్పు

[illegible] నెం. 7 [illegible] మరియు [illegible] నెం. 13 [illegible] 8 [illegible] 20వ 1943 [illegible]

7 నెం. [illegible]		[illegible]	
[illegible]	ది. 20-00	[illegible]	ది. 23-50
[illegible]	రా. 23-37	[illegible]	రా. 02-19
	ది. 23-54		ది. 02-35
కాజీపేట	రా. 03-25	[illegible]	రా. 07-20

13 నెం. [illegible]	
[illegible]	ది. 01-15
[illegible]	రా. 11-30

[illegible]

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.,